www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
బుధవారం 12, నవంబర్ 2025
పేజీలు:4

## అవే.. చివరి చూపులు
# కావొద్దు



- ట్రాఫిక్ నిబంధనలకు లోబడి వాహనాలు నడపాలి
- కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పించిన వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 11:

ఇంటి నుండి బయటికి వెళ్లిన వారు క్షేమంగా ఇంటికి చేరుకోవాలని తల్లిదండ్రులు, పిల్లలు, జీవిత భాగస్వాములు కోరతారని అలాకాకుండా వారి ఎదురుచూపులే చివరి చూపులుగా మారకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పి రావుల గిరిధర్ ఆకాంక్షించారు. మంగళవారం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ప్రత్యేక చొరవతో ఐడిఓసి మీటింగ్ హాల్ లో పట్టణంలోని వివిధ కళాశాలల విద్యార్థులకు ట్రాఫిక్, రోడ్డు భద్రతలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

3



## ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరగా
# పూర్తి చేయాలి

- ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు చేసిన డీపీఎం
- రైతుల ఖాతాల్లో నగదు సకాలంలో జమయ్యేలా చూడాలని ఆదేశం
- కొనుగోళ్ల ప్రక్రియ, నిల్వ, తేమశాతం క్షేత్రస్థాయిలో పరిశీలన
- రైతుల ఇబ్బందులపై ఆరా..

3

HRJR FAMILY CHARITABLE TRUST
SANKARA EYE FOUNDATION

హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ మరియు శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న

ఉచిత కంటి వైద్య శిబిరం

12-11-2025 (బుధవారం)

ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 వరకు

బషారత్ ఫంక్షన్ హాల్,పాలకుర్తి మండలం, జనగామ జిల్లా.

+ అంధత్వ సమస్యలు ఉన్న వారికి హైదరాబాద్‌లోని శంకర కంటి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్ చేస్తారు.

+ ఉచితంగా కంటి ఆపరేషన్, భోజనం, వసతి సౌకర్యం కల్పించబడుతుంది.

+ శిబిరానికి వచ్చు వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ మరియు ప్రస్తుతం వాడుతున్న మందులు, కుటుంబసభ్యుల ఫోన్ నంబర్ తీసుకురావాల్సిందిగా మనవి.



HRJR FAMILY CHARITABLE TRUST

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నేత బెదిరింపు

- మహిళ అని కూడా చూడకుండా హేళన
- ఓటమి భయంతోనే ఆగడాలకు దిగారన్న మాగంటి సునీత

హైదరాబాద్, నవంబర్11 (నేటి ఫోకస్‌న్యూస్):

జూబ్లీహిల్స్‌లో ఓటర్లను కాంగ్రెస్ నేతబెదిరించారని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటేయాలని బెదిరింపులకు దిగుతూ.. మాట వినకపోతే బూతుమాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళ అభ్యర్థి అని చూడకుండా బూతుమాట్లాడతారా అని మండిపడ్డారు. జూబ్లీహిల్స్‌లో జరుగుతున్న రౌడీయిజం భరించలేక మాగంటి సునీత ఉద్వేగానికి గురయ్యారు. కాంగ్రెస్ గూండా బెదిరింపులః5 ఓటర్లు భయపడవద్దని సూచించారు. విజ్ఞతతో ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు ఓటమి భయం పట్టుకుందని మాగంటి సునీత అన్నారు. స్టేట్‌లో ఉన్న ఆకు రౌడీలంతా జూబ్లీహిల్స్‌లో తిరుగుతున్నారని తెలిపారు. సురేశ్ యాదవ్ అనే వ్యక్తి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని



అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులకు జూబ్లీహిల్స్‌లో ఏం పని అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో తిరగాల్సిన అవసరం ఏముందని నిరు. పోలింగ్ ంద్రా వద్ద బీఆర్ఎస్ ఏజెంట్లు ర్నుంటే వాళ్లను ర్నోనివ్వడం లేదని తెలిపారు.పోలింగ్ బూతుల్లోని టేబుళ్లను బయట పడేస్తున్నారని తెలిపారు. పోలీసువారి దగ్గరి టేబుల్స్, చైర్లు లాక్కొని దౌర్జన్యం చేస్తున్నారని మండిపడ్డారు. బిర్యానీల్లో డబ్బుపెట్టి ఓటర్లకు ఇస్తున్నారని చెప్పారు. బిర్యానీ ప్యాట్లను చూసి డా పోలీసువదిలేస్తున్నారని తెలిపారు. కొన్ని బూత్‌ల్లో రిగ్గింగ్ చేస్తున్నారని ఆరోపించారు. వికలాంగులకు వీల్‌చైర్స్ కూడా సరిపడేంతగా పెట్టలేదని తెలిపారు. రజియా అనే అమ్మాయి ఇంటికి వెళ్లి దాడులః5 దిగుతున్నారని అన్నారు. ఓటింగ్‌కు ఇంకా నాగు గంట సమయం ఉండగా.. దయచేసి ప్రజంతా బయటకొచ్చి ఓట్లు వేయాలని కోరారు. జూబ్లీహిల్స్ ఓటర్లు చైతన్యం ప్రదర్శించి ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని రౌడీరాజ్యంగా మార్చేశారని తెలిపారు. నవీన్ యాదవ్ మనుషువచ్చి రేపు నీ సంగతి చెప్తానని నన్నే బెదిరించారని పేర్కొన్నారు. ఇలాంటి రౌడీ రాజ్యాన్ని అడ్డుకోవాంటే సీఆర్ పార్టీని గెలిపించాలః93 కోరారు. నా భర్త మాగంటి గోపీనాథ్ ఎన్నో ఎన్నికల్లో పోటీ చేశాడు.. కానీ ఇంత దౌర్జన్యం ఎప్పుడూ చూడలేదని సునీత అన్నారు. 13వ తేదీవరకు ఎన్ని కుట్రచేస్తారో చేయండి.. 14వ తేదీ తర్వాత నేను గెలిచాక అందరి సంగతి చెబుతానని హెచ్చరించారు. జూబ్లీహిల్స్ ప్రజందరికీ బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు.

# సునీత వ్యాఖ్య సత్యదూరం

- సానుభూతి పొందే ప్రయత్నం
- తిప్పికొట్టిన మంత్రి పొన్నం

హైదరాబాద్, నవంబర్11 (నేటి ఫోకస్‌న్యూస్):

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రశాంతంగా కొనసాగింది. మధ్యాహ్నం 3గంటల సమయానికి 40.20శాతం నమోదయ్యింది. తమను పోలింగ్ స్టేషన్ల దగ్గరకు రాకుండా అడ్డుకుంటున్నారంటూ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఆరోపించారు. ఈ క్రమంలో సునీత వ్యాఖ్యలః5 మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాజకీయ సానుభూతి ప్రకటనకురిపిస్తున్నారని అన్నారు. సునీత వ్యాఖ్యఎన్నిక కోడ్ ఉల్లంఘించినట్లేనని అన్నారు. ఓటమి భయంతోనే బీఆర్ఎస్ అభ్యర్థి తమపై విమర్శచేస్తున్నారని అన్నారు పొన్నం. ప్రజతమ ఇష్టానుసారం ఓటు వేసే హక్కు ఉందని.. పోలింగ్ టైంలో స్థానితర నేతరులు ఉంటే కేసు పెట్టాలన్నారు. అయితే.. ఉదయం పోలింగ్ కాస్త నెమ్మదిగా జరిగినా.. గంట గంటకి నెమ్మదిగా ఓటింగ్ శాతం పెరుగుతోంది. మధ్యాహ్నం వచ్చే వరకు పోలింగ్ శాతం క్రమంగా పెరుగుతోంది. మధ్యాహ్నం మూడు గంటల సమయానికి వరకు 40.20 శాతం పోలింగ్ నమోదయ్యింది. చివరి రెండు గంటల్లో సాయంత్రం 4 నుంచి 6 వరకు పోలింగ్ శాతం పెరుగుతుందని అధికారు అంచనా వేస్తున్నారు. మొత్తం 407 పోలింగ్ ంద్రాల్లో పోలింగ్ జరుగుతోంది. నియోజకవర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు ఉండగా.. 58



మంది మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. జూబ్లీహిల్స్‌లో ఎటువంటి అవాంఛనీయ ఘటనజరగకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు.




నార్త్ ఈస్ట్ కనెక్ట్ ప్రోగ్రామ్..

# ఐమాక్స్‌లో చిత్ర ప్రదర్శన

- స్పెషల్ కమిషనర్ ప్రియాంక

హైదరాబాద్, నవంబర్11(నేటి ఫోకస్‌న్యూస్):

నార్త్ ఈస్ట్ కనెక్ట్ ప్రోగ్రావ్‌లో భాగంగా ఈ నె 21,22 తేదీల్లో ఐమాక్స్ థియేటర్ లోని స్క్రీన్ -4, స్క్రీన్ -5 లః పభాష సినిమాప్రదర్శించనున్నట్లు సమాచార పౌర సంబంధా శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక తెలిపారు. ఈశాన్య రాష్ట్రాలః5 చెందిన 8 సినిమాలః4తో పాటు 4 తెగు సినిమా ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఆయా సినిమా దర్శకు, ఇతర ప్రముఖుఈ ఉత్సవాల్లో పాల్గొననున్నారు. ఐమాక్స్ థియేటర్ ను మంగళవారం స్పెషల్ కమిషనర్ సందర్శించారు. సినిమా ప్రదర్శనకు, ఆహ్వానితులః5 ఎటువంటి ఇబ్బంది కగకుండా తగు ఏర్పాట్లు చేయాలని అధికారులకు, థియేటర్ నిర్వాహకులకు సూచించారు. వివిధ వేదికల్లో ఐటి, కలఃర్ ప్రోగ్రామ్‌తో పాటు సినిమా ప్రదర్శించనున్నట్లు తెలిపారు. తెంగాణ ఫిం డెవమెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో సినిమా ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. సమాచార పౌర సంబంధా శాఖ డైరెక్టర్ కిషోర్ బాబు, రాధా కిషన్, ఉప సంచాలః5యాసా వెంకటేశ్వర్లు, థియేటర్ జనరల్ మేనేజర్ వెంకట ప్రసాద్, ప్రతినిధి రఘురావ్, జఈక్ష ప్రతినిధి సంజయ్, మాచిరాజు సాయి ప్రసాద్ తదితరుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నిజామాబాద్ ఆస్పత్రిలో దారుణం

- చనిపోయిన మహిళ బంగారం మాయం

నిజామాబాద్, నవంబర్11 (నేటి ఫోకస్‌న్యూస్):

నిజామాబాద్ ప్రగతి ఆసుపత్రిలో దారుణం జరిగింది. మహిళ డెడ్ బాడీపై బంగారం మాయం చేసిన ఘటన కలఃం రేపింది. బంగారం కనిపించకుండా పోవడంతో చనిపోయిన ఆ వృద్ధురాలి కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రిలో ఆందోళనకు దిగారు. గంగవ్వ అనే పెద్దావిడ గుండె నొప్పి రావడంతో సోమవారం సాయంత్రం నిజామాబాద్ ప్రగతి ఆసుపత్రిలో ఆమెను చేర్పించారు. మంగళవారం ఉదయం 8 గంటలః5 చికిత్స పొందుతూ ఆమె చనిపోయింది. ఆసుపత్రి సిబ్బంది బంగారం అపహరించారని పోలీసులః5 బంధువుఫిర్యాదు చేశారు. ఆసుపత్రిలో సీసీ మెరాపనిచేయకపోవడంతో ఎవరు ఆ బంగారం దొంగిలించారనే విషయం తెలియలేదు. వృద్ధురాలి ఒంటిపై ఉన్న 18 గ్రాము బంగారం కనిపించకపోవడంతో కుటుంబ సభ్యుఆసుపత్రిలో లొల్లిలొల్లి చేశారు. పోలీసుఆసుపత్రికి వచ్చి గంగవ్వ కుటుంబ సభ్యులః5 నచ్చజెప్పి అక్కడ నుంచి పంపించే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ బంగారం మాయం చేసిందెవరో తేలేదాకా గంగవ్వ డెడ్ బాడీని అక్కడ నుంచి తీసుళ్లేది లేదని ఆమె కుటుంబ సభ్యుపోలీసులః5 తెగేసి చెప్పారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

- రుచికరమైన భోజనం అందచేత
- పోచంపల్లి పాఠశాల పరిశీలించిన కలెక్టర్

యాదాద్రిభువనగిరి, నవంబర్11 (నేటి ఫోకస్‌న్యూస్):

ప్రభుత్వ పాఠశాలః నాణ్యమైన విద్య, రుచికరమైన భోజనం అందించడం జరుగుతుందని, పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం భూదాన్ పోచంపల్లి జిల్లా పరిషత్ బా ఉన్నత పాఠశాలః మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. విద్యార్థులః4తో కలిసి కింద ర్చొని భోజనం చేశారు. రోజు ఈ విధంగానే భోజనం పెడుతున్నారా, పాఠశాలః ఏమైనా సమస్యఉన్నాయా అని విద్యార్థుఅడిగి తెకున్నారు. పదో తరగతిలో విద్యార్థు గణిత సామర్థ్యాన్ని ఆయన పరిక్షించారు. ఈ విద్యా సంవత్సరంలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఎక్కువ మార్కులు వచ్చిన 250 మంది విద్యార్థులకు సైకిల్ అందజేస్తామని తెలిపారు. విద్యార్థులకు టాయిలెట్స్, వాటర్ పైప్ లైన్ కనెక్షన్లు ఇవ్వాలని ఆర్‌డబ్ల్యూఎస్‌ను ఆదేశించారు. పాఠశాలలో నైట్ వాచ్‌మెన్ లేకపోవడంతో దొంగతనా, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని దృష్టికి తీసుకురాగా పోలీసులు పెట్రోలింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జూలః6రు పీఏసీఎస్ ధాన్యం కొనుగోంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు 60 వే మెట్రిక్ టన్ను ధాన్యం కొనుగోచేశామని, గతంలో 2.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోచేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగుతున్నాయని, లారీటార్పాలిన్ కవర్స్, గన్ని బ్యాగు కొరత లేదన్నారు. ట్యాబ్ ఎంట్రీ చేసిన 48 గంటల్లో రైతు ఖాతాలో డబ్బుజమ అవుతున్నాయని, ఇప్పటివరకు జిల్లాలో రూ.30 కోట్లు రైతు ఖాతాలో జమ అయ్యాయని తెలిపారు. ఆరుగాం కష్టపడి రైతన్నతమ ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్మవద్దని, చివరి గింజ వరకు ధాన్యనీ కొనుగోచేస్తామని, రైతుఅధైర్య పడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, ఎంపీడీఓ రాపర్తి భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు.

తండ్రి మందలిస్తాడనే భయంతో

# టెన్త్ విద్యార్థి ఆత్మహత్య

కరీంనగర్, నవంబర్ 11 (నేటి ఫోకస్ న్యూస్):

తండ్రి మందలిస్తాడనే భయంతో ఓ విద్యార్థి ఆత్మహత్యాయత్నం చేశాడు. ఈ ఘటన కరీంనగర్ జిల్లాలోని గన్నేరువరం మండల పరి ధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బోయిని సాయికుమార్ అనే విద్యార్థి గన్నేరువరం జడ్పీహెచ్ఎస్ స్కూల్లో టెన్త్ క్లాస్ చదువుతు న్నాడు. అయితే శుక్రవారం స్కూల్‌లోకి ఓ పాము ప్రవేశించింది. ఆ పామును అటెండర్ చంపేశాడు. అనంతరం చనిపోయిన పామును సాయికుమార్ తీసుకుని, ఫ్రెండ్ లంచ్ బాక్సులో ఉంచి, అతన్ని భయభ్రాంతులకు గురి చేశాడు. ఈ విషయం పాఠశాల ప్రధానోపాధ్యా యుడు, మండల విద్యాధికారి దృష్టికి వెళ్లింది. సాయికుమార్‌తో పాటు అతని తండ్రిని ఎంఈవో, ప్రధానోపాధ్యాయుడు పిలిపించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు. అయితే తన తండ్రి మందలిస్తాడనే భయంతో పురుగుల మందు సేవించాడు సాయికుమార్. అప్రమత్తమైన హెడ్ మాస్టర్, విద్యార్థులు కలిసి సాయికుమార్‌ను ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం సాయికు మార్ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

# తల్లిదండ్రులు, పిల్లలు, జీవిత భాగస్వామి ఎదురుచూపులే చివరి చూపులు కావద్దు





**-ట్రాఫిక్ నిబంధనలకు లోబడి వాహనాలు నడపాలి.**

**-కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్.**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**
ఇంటి నుండి బయటికి వెళ్లిన వారు క్షేమంగా ఇంటికి చేరుకోవాలని తల్లిదండ్రులు, పిల్లలు, జీవిత భాగస్వాములు కోరతారని అలాకాకుండా వారి ఎదురుచూపులే చివరి చూపులుగా మారకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పి రావుల గిరిధర్ లు ఆకాంక్షించారు. మంగళవారం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ప్రత్యేక చొరవతో ఐడిఓసి మీటింగ్ హాల్ లో పట్టణంలోని వివిధ కళాశాలల విద్యార్థులకు ట్రాఫిక్, రోడ్డు భద్రతలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్ లు హాజరై విద్యార్థులకు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

18 సంవత్సరాల లోపు విద్యార్థినీ, విద్యార్థులు వాహనాలు నడపకూడదని అన్నారు.

లైసెన్స్ ఉన్నవారే వాహనాలు నడపాలని ద్విచక్ర వాహనాలు నడిపేవారు హెల్మెట్లు ధరించాలని, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ లు ధరించి నడపాలని చెప్పారు. దేశంలో ఏడాదికి 1.73 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని గుర్తు చేశారు.

యువత ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకొని వాహనాలు నడపాలని, అతివేగంగా నడపడం గాని, యూటర్న్ , డివైడర్స్ క్రాస్ చేసే దగ్గర అటు ఇటు చూసి జాగ్రత్తగా

వాహనాలు నడపాలని కోరారు. కార్యక్రమంలో సిఐ కృష్ణయ్య వివిధ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పశువులకు గాలికుంటు వ్యాధి నుండి కాపాడుకోవాలి : జిల్లా పశు వైద్యాధికారి డా. కిరణ్ కుమార్

**పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 11**

మండల కేంద్రంలోని ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం బొమ్మకల్లు గ్రామం నెహ్రూ తండా లో జరుగుతున్న గాలికుంటు టీకాల శిబిరాన్ని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ సందర్శించినారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని పశువులకు అన్నిటికీ టీకాలు వేయాలని సూచిస్తూ, అదేవిధంగా రైతులు ప్రతి ఒక్కరు కూడా పశువులకు టీకాలు వేయించుకొని ఉత్తమ పశువులకు గాలికుంటు వ్యాధి నుండి కాపాడుకోవాలని, వ్యాధి సోకడం వల్ల వచ్చే ఇబ్బందులను రైతులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ బి రాజశేఖర్ పశు వైద్యాధికారి సోమవారం సంధ్య %బాబా% అనిల్ %బాబా , వీణ% హసన్, కార్యాలయ సహాయకులు జాటోతు నెహ్రూ నాయక్, దేవ , బానోతు బోజ్య , సోమని, రవి తదితర రైతులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన డీపీఎం వరలక్ష్మి



**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి: మచ్చ శ్రావణ్ రాయపర్తి నవంబర్ 11**

డిఆర్డిఏ నుండి మండల స్పెషల్ ఆఫీసర్ డీపీఎం వరలక్ష్మి ఈరోజు రాయపర్తి పెరికేడు, గట్టికల్లు, పనిష తండా గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న ప్రక్రియ, ధాన్యం నిల్వ, తేమ శాతం పరిశీలన వంటి అంశాలను ఆమె క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

కేంద్రాలలో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్న విధానం గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

రైతులు ధాన్యాన్ని విక్రయించడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా డీపీఎం వరలక్ష్మి కేంద్రం సిబ్బందిని, అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.

కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపులు త్వరితగతిన రైతు ఖాతాలలో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు



## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గ్రామ పంచాయతీ సిబ్బంది బజారయ్య

**వేములపల్లి నవంబర్11(ఫోకస్ న్యూస్)**

రోడ్డు దాటుతుండగా వృద్ధుడుని కారు ఢీకొనడంతో తీవ్ర గాయాలై మృతి చెందిన సంఘటన వేములపల్లి మండలంలో శెట్టిపాలెం క్రాస్ రోడ్ వద్ద మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మాడుగుల పల్లి మండలం బొమ్మకల్ గ్రామానికి చెందిన అక్కినపల్లి బజారాయ్య (70) అద్దంకి నార్కెట్ పల్లి-అద్దంకి తన స్వంత పనుల నిమ్మిత్తమై వేములపల్లి గ్రామానికి వెళ్ళడానికి రోడ్డు దాటుతుండగా నల్గొండ నుంచి మిర్యాలగూడ వైపు వస్తున్న కారు బలంగా ఢీ కొట్టింది. దీంతో వృద్ధునికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ కి తరలిస్తుండగా మార్గమధ్య లో మృతి చెందాడు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## శ్రీ సోమేశ్వర స్వామి ఆలయానికి లక్ష రూపాయల విరాళం..

**నేటి ఫోకస్ పాలకుర్తి. నవంబర్ 12**



జనగామ జిల్లా: పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి భక్తుడు రూ,, 1,00,000 విరాళం అందజేసినట్లు ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న సోమవారం తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన కీసర వెంకటరెడ్డి, విజయ శ్రీ దంపతులు ఆలయానికి కార్తీక మాసంను పురస్కరించుకొని, ఆలయానికి మొక్కుగా విరాళం అందజేసినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## దొంగిలించబడిన సెల్ ఫోను ను అప్పగించిన పోలీసులు

**జనగామ జిల్లా : నేటి ఫోకస్**



దేవరుప్పుల మండలకేంద్రానికి చెందిన మునగాల ఉమా ప్రకాష్ సెల్ ఫోన్ గత ఉగాది పండుగ రోజున దొంగిలించబడగా స్థానిక దేవరుప్పుల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన ఉమా ప్రకాష్.ఆ సెల్ ఫోన్ కోదాడలో ఉన్నట్టు పోలీసులు నిర్ధారించి అక్కడినుండి తీసుకురాగా నేడు మంగళవారం ఎస్సై ఊర సృజన్ కుమార్ సెల్ ఫోన్ ను మునగాల ఉమా ప్రకాష్ కు అప్పగించారు. వారితో పాటు సిబ్బంది యాకుబ్ ఉన్నాడు.



# ఢిల్లీలో పేలుడు ఘటనతో అప్రమత్తమైన పోలీసులు

## అనుమానపు వాహనాలు కనబడితే సమాచారం ఇవ్వండి.. ఎస్సై ఉపేందర్..

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు నవంబర్ 11:



దేశ రాజధాని ఢిల్లీలో ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు సంఘటనకు అనుబంధంగా రాష్ట్రవ్యాప్తంగా భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేశారు. ఆ దిశగా మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో మంగళవారం పోలీసు విభాగం అప్రమత్తమైంది. పట్టణ కేంద్రంలోని పాల కేంద్రం సమీపంలో తొర్రూరు, పెద్దవంగర పోలీసు సంయుక్త బృందాలు వాహనాల తనిఖీలను చేపట్టాయి.

ఈ సందర్భంగా వరంగల్–ఖమ్మం జాతీయ రహదారిపై వెళు_న్న కార్లు, టాటా ఏసీలు, ద్విచక్ర వాహనాలను ఆపి పోలీసులు సమగ్రంగా తనిఖీ చేశారు. డ్రైవర్ల వివరాలు, వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు, బాగేజీలు, నంబర్ ప్లేట్లను పరిశీలించి అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు ఉన్నాయేమో చూడటం జరిగింది.

పేలుడు ఘటన నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ పరిణామాలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యగా ఈ తనిఖీలను చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ప్రజలు సహకరించాలని, ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనపడితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై గొల్లమూడి ఉపేందర్ సూచించారు.

ఈ తనిఖీ కార్యక్రమంలో తొర్రూరు ఎస్సై గొల్లమూడి ఉపేందర్, పెద్దవంగర ఎస్సై చిలువేరు ప్రమోద్ కుమార్ గౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ వాదుల రక్షణ చట్టం చేసే వరకు పోరాటం ఆగదు

## -అలంపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి. శ్రీనివాస్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:




న్యాయ వాదుల రక్షణ చట్టం అమలు చేసే వరకు పోరాటం ఆగదని గద్వాల జిల్లా అలంపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి. శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వారు చేపట్టిన పాదయాత్ర 3వ రోజు పెబ్బేరుకు చేరుకుంది. వారికి మద్దతుగా వనపర్తికి చెందిన యువ న్యాయవాది నందిమల్ల త్రినాథ్ సంఘీభావం తెలిపి 15 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ జోగులాంబ అమ్మ వారి ఆశీస్సులతో న్యాయ వాదుల రక్షణ చట్టం అమలు కోసం ఛలో హైదరాబాద్ పాదయాత్ర చేపట్టామని అన్నారు. గత రెండు రోజుల క్రితం అలంపూర్ కోర్ట్ నుండి పాదయాత్ర మొదలు పెట్టారని అన్నారు. న్యాయ వాదులకు వ్యక్తి గత కక్షలు ఉండవని ఇరు పార్టీల గెలుపు కోసం న్యాయ వాదులు పని చేస్తారని గుర్తు చేశారు. న్యాయ వాదులపై ఈ మధ్యకాలంలో అనేక దాడులు ఎక్కువయ్యాయని ఆందోళన వ్యక్తం చేసారు. న్యాయ వాదులపై దాడులు జరిగినప్పుడు కోర్టు విధులను బహిష్కరించడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. న్యాయ వాదుల రక్షణ చట్టం వచ్చే వరకు పోరాడుతమన్నారు. హైదరాబాద్ వరకు పాదయాత్ర చేసి మా డిమాండ్ ను ప్రభుత్వం దృష్టికి తీసుకెలతామని గుర్తు చేసారు. అలంపూర్ న్యాయ వాదులు చేపట్టిన పాదయాత్రకు వనపర్తి, కొల్లాపూరు న్యాయ వాదులు సంఘీ భావం తెలిపారు. ఈసందర్భంగా పెబ్బేరు సుభాష్ చౌక్ లో సుభాష్ చంద్ర బోసు విగ్రహనికి పూల మాలల వేశారు. కార్యక్రమంలో వనపర్తి న్యాయ వాదులు అల్లంపూర్ న్యాయవాదులు కొల్లాపూర్, సీనియర్, జూనియర్ న్యాయ వాదులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు




తొర్రూర్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు నవంబర్ 11

భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవాన్ని తొర్రూర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రాములు అధ్యక్షతన %×ూజ% విభాగము ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధులు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం వారికి నివాళులర్పించి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ అబుల్ కలాం ఆజాద్ బహుభాషా కోవిదులని, వారు విద్యావ్యవస్థలో పలు సంస్కరణలతో విద్యా వ్యవస్థకు పునాదిరాళ్లు వేశారని కొనియాడారు. దేశంలో విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేశారని విద్యారంగానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని కీర్తించారు. విద్యార్థిని విద్యార్థులు అందరూ వారి యొక్క జీవిత చరిత్రను చదివి వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అదేవిధంగా కళాశాల రసాయన శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ %ఎ%. శాంతి కుమార్ మాట్లాడుతూ విద్య యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ మంచి విద్యను అభ్యసిస్తూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు.

అదేవిధంగా IQAC కోఆర్డినేటర్ ఫిజిక్స్ విభాగ అధిపతి %% రవీంద్రారెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రధాన జాతీయ విద్యా సంస్థ లను నెలకొల్ప డమ–ంలో ఆజా ద్ ముఖ్య పాత్ర పోషిం చారని తెలియ జేశారు. విద్యా సంస్థ లలో గల పరిశో ధన ప్రాముఖ్య తను వివరి స్తూ విద్యా ర్థులం దరూ కూడా పరిశోధన వైపు దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్ర మంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ %=% సునీల్, డాక్టర్ సుజాత మేడం, డాక్టర్ పార్వతి మేడం, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

